

శ్రీసుభా



**కేఫ్ కాఫీ డేలో నవ్వులు కూడా ఒక డిష్షే. అక్కడి నవ్వు పూవులు పూస్తుంది. కాయులు కాస్తుంది. కొందరు అక్కడి నవ్వు గిలిగింతలు పెడుతుందంటారు. ఈ మాట అన్న వాళ్లు యువతీయువకులు.**

"అబ్బా మరీ అంతచేటు నవ్వులా... విడ్డూరం. మాటలు అసలు వినబడనే వినబడవు." ఈ మాటలు ఎవరంటారో, ఏ వయసువాళ్లు అంటారో చాలామందికి తెలుసు. నేను చెప్పనక్ఖరలేదు. ఆరోజు కేఫ్ కాఫీ డేలో వున్నది పదిహేనుమంది. వాళ్లలో అతి ముఖ్యులు ఆనంద్, రాధానూ. మామూలుగా అయితే వీళ్లు అతిముఖ్యులు కాకపోదురు. కానీ వీళ్లు ప్రేమికులు. ఆరాధకులు. ఇహనో ఇప్పుడో పెళ్లి కూడా చేసుకోవచ్చు. ఇంకా ప్రమీల వుంది. రాజు వున్నాడు. కామేశం ఉన్నాడు. కొందరు ప్రమీల కూడా ఆనంద్‌ని ప్రేమించిందంటారు. అది వేరే విషయమేమో!

"నీ డ్రెస్ చాలా బావుంది - ఈవేళ" అంది రాధ ఆనంద్‌తో.

"ఈవేళ నా ఖరీదు అదే నఖశిఖ పర్యంతం పదివేల రూపాయలు" అన్నాడు ఆనంద్.

"ఊరికి వెడుతున్నావ్. సడెన్‌గా ఈ వార్త ఆయన చెవిన వేయకు. హరీ అంటే ప్రమాదం సుమా" అంది రాధ.

"మానాన్న ఇటువంటివి చాలా చూశాడు... గట్టిపిండం, నన్ను ఓ పట్టాన నమ్మడు. నేను ఆయన్ను నమ్మను. హమేషా జాగ్రత్తగా వుంటాను."

రాధ కిలకిలా నవ్వింది- చాలాసేపు.

"సీతాపతిగారంటే నువ్వు భయపడుతున్నావ్. మరి ప్రమీల తండ్రి ఆంజనేయులుగారు మీ నాన్నగారికి బోసమ్ ఫ్రెండు కదా? వారి అమ్మాయి ప్రమీల. ఆయనకు కూడా భయపడుతున్నావా?

"వాళ్ల మీదది గౌరవభావం అంతే. అవునూ, ఎందుకడిగావ్ ఈ ప్రశ్న"

"అడగాలనిపించింది" నవ్వింది రాధ.

"అనుమానం చేత అడగాలనిపించిందా?" ఆనంద్ కొంటెగా అడిగాడు.

"అనుమానం సహజం. పైగా ప్రమీలా అదిగో ఆ టేబిల్ దగ్గర వుంది. మనం ఉన్నచోట ఆమె వుంటుంది. మనం ఉన్నంతసేపూ అలానే కూర్చుంటుంది. ఈ విషయం నేను చాలారోజుల బట్టి

గమనించాను."

"నీది అనుమానమేమో"

"ఏది ఏమైనా, నువ్వు మీ ఊళ్లో మీ నాన్న సీతాపతిగారి దగ్గర మాత్రం భయపడకు. ఎందుకంటే ఆయన నీకు ఆంజనేయులుగారి అమ్మాయితో పెళ్లిచేస్తే నేను చావాలి సుమా..."

"చావడం ఎందుకుట? ఈ రోజుల్లో నేను కాకపోతే మరొకడు దొరుకుతాడు."

"ఏయ్ ఫూల్" అని ఖాళీగ్లాసు ఎత్తింది రాధ. ఆనంద్ భయపడుతూనే నవ్వాడు.

"ఎలాగూ ఊరుకు వెడుతున్నావ్. మీ నాన్నగారితో మన గురించి చెప్పేయ్. ఇక ఆలస్యం చేయద్దు."

"చెప్పడం తేలికే రాధా... కానీ కాలం మరి కొంచెం గడవాలి."

"అంటే మళ్లీ ఇదేమిటే?"

"ఏం లేదు. మనం ఉద్యోగంలో జేరి ఏడాది కాలేదు. ఇంకో ఏడాది దాటితే గానీ మనిద్దరం లక్షాధికారులం కాము. పైగా మా నాన్న డబ్బు నిన్న మొన్నటిదాకా తిన్నాను. ఆయన వేడిగా వేడిగా వుంటాడు. తనమాట వింటాడని కలలు కంటాడు. మరో ఏడాది గడిచిందంటే ఆయన నా గురించి చేసిన అప్పు నేను తీర్చేస్తాను. అప్పుడు నాకు ధైర్యం, బలం వస్తాయి. నా ఇష్టం వచ్చిన దాన్ని చేసుకుంటానంటే ఈవేళ అన్నట్టు ఏడాది తరువాత అనలేడు. నేను రోజా తెగ విసిగిస్తే -నీ గురించీ, నీ అందం గురించి చెబితే తెగ విసిగిపోయి, 'నీ ఇష్టంరా' అనేస్తాడు. తెలిసిందా?"

"నువ్వు కబుర్లు బాగా చెబుతావు. వినేవాళ్లు, నమ్మేవాళ్లూ ఉండాలి."

"అవును. నాకు దొరికిన రాధ అలాంటి అమ్మాయిల్లో ఒక్కతి అనీ, అది నా అదృష్టం అనీ నేను అనుకుంటున్నాను."

"నా అదృష్టం మీద, నమ్మకం మీద నువ్వు దెబ్బ మాత్రం కొట్టకు." ఒక వేళ నేను దెబ్బ కొట్టాననుకో. నువ్వేం చేస్తావ్ రాధా?

"ఎలా చెప్పాలి ఆనంద్, దెబ్బ తగలకుండా, గాయం లేకుండా ఆ నొప్పి ఎలా వుంటుందో, ఏం చేయిస్తుందో ఎలా చెప్పగలం."

"అబ్బో కవిత్వం చెబుతున్నావే?"

"ప్రేమ కవిత్వం కూడా ఇస్తుందిట. ఇప్పుడు నిజమే అనిపిస్తోంది. అవునుట." ఆనంద్ గుంభనంగా రాధ మాటలు వింటున్నాడు.

***

అలవాటుగా సీతాపతి, ఆంజనేయులు ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. వాళ్లిద్దరికీ యాభై ఎనిమిది ఏళ్లు దాటాయి. వాళ్లు చిన్న ఉద్యోగాలతో మొదలుపెట్టి పెద్ద ఉద్యోగాల దరిదాపులకు వెళ్లి రిటైరయ్యారు. కిట్టనివాళ్లు, వీళ్లు ఆమ్యామ్యాలు బాగానే తిన్నారంటారు. సీతాపతికి ఒక కొడుకు- ఆనంద్. ఆంజనేయులుకు కూతురు- ప్రమీల!! ఈమధ్య మొదటి తారీఖురాగానే - వాళ్లకు కొత్త ఆశ మొదలయ్యింది. పదకొండు గంటలనుంచీ పోస్ట్‌మేన్ కోసం ఎదురుచూడ్డం అలవాటయ్యింది. ఇద్దరి పిల్లలూ బెంగుళూరులో వున్నారు. మంచి ఉద్యోగాలు చేస్తున్నారు. అందుకే మంచిరోజు చూసి ఇద్దరూ వియ్యం అందుకుని స్నేహాన్ని బలవంతం చేయాలనుకుంటున్నారు. పైగా టి.వి, పేపరూ, ఇంకా మిత్రులూ, రోజూ ప్రపంచం ఎటుపోతోందో పిల్లిమొగ్గలు ఎలా వేస్తోందో చెబుతూండడం వాళ్లకు ఆనందం ఒక వక్కా, ఆత్రుత మరో వక్కా కలిసి తీరుతున్నాయి. భారతదేశం తన ఎల్లలుదాటి పశ్చిమదేశాలవైపు పోతూ, కుర్రవాళ్లకు కొత్త ఆశలు కలగజేస్తోన్నందుకు ఆత్రుతా, భయం. వాళ్లు రెండుచేతులా గణిస్తోన్నందుకు ఆశ. వాళ్లు ఈ ద్వేధీ భావంతో సరికొత్తగా ఉన్నారు...

వాళ్లకు, పిల్లలు- వాళ్లకు తోచింది తప్ప, తమకు నచ్చింది చేయరని బెంగుళూరు వెళ్లి పిల్లల్ని చూసినప్పుడు అర్థమయ్యింది. పెద్దలయిన భారతీయులందరూ ధృతరాష్ట్ర పాత్ర పోషించి తీరవల్సిందేనన్నది- వాళ్లకు కొద్దిగా అర్థమయి ఎక్కువగా అలజడి కలుగజేసింది. అయినా తమాయించుకోవడం అలవాటు చేసుకున్నారు. తమ పిల్లల్ని మొదట్లో డెహ్రాడూన్ పంపించాలనీ, అది కాకపోతే నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా అనీ, లయోలా కాలేజీ అనీ, చేతూన్ కాలేజీ అని ఎన్నో ఊహించారు. పిల్లలు కంప్యూటర్ స్టడీస్ తప్ప చదవమని బెంగుళూర్ వెడితే ఏం చెయ్యలేక "సరే, మీ ఇష్టం" అనేశారు. నిజానికి పిల్లలు జైట్లీలా మేధావులవ్వాలంటే వాళ్లను ఆర్.సి.సి.లో సి.ఎ. చేయించాలని వాళ్లు కలలు కన్నారు మొదట్లో!"

"వాళ్ల బట్టలూ, వాళ్ల ఫేషన్లూ, నిముషానికో స్నేహితుడితో కబుర్లూ, వాళ్ల నవ్వులు, హాయ్‌లు చెప్పుకోవడాలూ అన్నీ ఆశ్చర్యంగా ఒళ్లు గగుర్పొడిచేటట్టుగా వున్నాయి."

"ఛీ నోర్మూయ్" అని ఓ అమ్మాయి అంటే ఆనంద్ జవాబుగా నవ్వడం చూసి సీతాపతి అవాక్కు అయ్యాడు. అదే కొడుకు దగ్గర అన్నాడు.

"రోజులు మారాయి నాన్నా. ఈ రోజుల్లో ఆడా, మగా తేడా ఏం లేదు. రాధ



## అదే జరుగుతుందట!

ఏది? తాగేసి పిచ్చిగా ప్రవర్తించటమూ, తనను శారీరకంగా కూడా హింసించటమూ కూడా భరించలేకనే తను సల్మాన్‌ను వద్దనుక్కుందన్ని, బాహాటంగానే చెప్పింది ఐశ్వర్యారాయ్. సల్మాన్, కత్రినాకైఫ్ అనే మరో అమ్మాయిని పెళ్లాడేద్దామని నిర్ణయించుకున్నాడు. ఆ వార్త బాలీవుడ్డంతా వ్యాపించి వుంది కూడా. ఇప్పుడు ఉన్నట్టుండి, టారట్ కార్డ్ రీడర్ అనితారాజ్‌నారాయణ్ అనే ఆవిడ బల్ల గుద్ది మరీ చెబుతున్నది ఓ హాట్ న్యూస్. ఆవిడ రీడింగ్ ప్రకారం, ఈ సంవత్సరాంతానికి సల్మాన్‌ఐశ్వర్యా భార్యాభర్తలైపోతారట. ఈ సంగతి విన్న కత్రినా పాపం, కాలు గాలిన పిల్లిలా తిరుగుతూందిట, ఇంట్లోనే!

ఎవరనుకున్నారు? ఆమె ఫస్ట్ రేంక్ స్టూడెంట్. ప్రమీలలాంటిదే."

"ఆ బట్టలేమిట్రా. అసలు వాళ్లు తెలుగు అమ్మాయిల్లానే లేరు."

"ఇంకా తెలుగు, భారతదేశం, వీటిని మనం మర్చిపోవాలి. మేం ఎప్పుడో ఆ హద్దులు దాటి పశ్చిమదేశ వాసులమయ్యాం. మీలా కాదు.

మా శరీరాలు మాత్రమే ఇక్కడ. మా మనసులు ప్రతినిత్యం, ఇంగ్లండ్, అమెరికా, జర్మనీలోనే ఉంటాయి. ఎంత డబ్బు గణిస్తున్నా మనం; ఎదుటివాడు మనకన్నా ఎందుకు ఎక్కువ గణిస్తున్నాడు, అలా నేనెందుకు గణించలేకపోతున్నాను. ఈ తపన వుండాలి. అలాగే ఈవేళ నాతో ఉన్న అమ్మాయి రేపు మరొకడితో కన్పిస్తే ఏడ్వడం పాత ఫేషను. అంతకన్నా బావున్నా, అంతకన్నా అందంగా వున్నా, అంతకన్నా ఎక్కువ సంపాదించేది ఎక్కడ దొరుకుతుందనే "అర్జ్" ఈ రోజుల్లో చాలా ముఖ్యం. అంతేగానీ పూర్వంలా దేవదాసులు లేరు. పార్వతిలూ లేరు. చంద్రముఖిలా అసలే లేరు." ఈ విషయాలన్నీ సీతాపతి దాచుకోలేదు. ఆంజనేయులుకు చెప్పాడు.

"రోజులు బట్టి మనం పోవాలి... నీకేం నీ పిల్లవాడు మగవాడు. మా అమ్మాయి ప్రమీల కూడా ఇలాగే మాట్లాడింది. పైగా ఆమె ఆడస్నేహితుల మనస్తత్వం అటూ ఇటూగా ఇలాగే వుందిట..." అన్నాడు ఆంజనేయులు.

"వీళ్లు వేసే ఆ డ్రస్సులు ఏమిటో నాకు అర్థం కాదు. అక్కడ ఒక అబ్బాయినీ, అమ్మాయినీ అమ్మి ఈ పల్లెటూర్లో ఇద్దరి పిల్లలకు పెళ్లి చేయచ్చు. కార్గో పేంట్‌లు, ఇండిగోనేషన్ లీవారి పేంటులు, ప్రో టైమ్ టీషర్టులు, జాన్ మిల్లర్ షర్టులు. ఆడవాళ్లకేమో అవ్‌క్లోతింగ్ ఫాషన్‌ట. ఇక కళ్లజోళ్లు రేబాన్, పోలార్, పోలరైడ్‌లు."

"ఈ ఆడపిల్లల డ్రెస్‌లు మరీ ఛండాలం. చీరలు కనబడ్డం లేదు. పట్టుచీరలు పెళ్లిళ్లలో కూడా దర్శనం యివ్వడం లేదు. సగం ఖాళీ గుండెలతో, వీపులతో ఫంక్షన్‌కు వచ్చిన అతిథుల్ని కనువిందు చేస్తున్నారు విద్యార్థినులు. నెటెడ్ గాగ్రా మీద జర్దోసి వర్క్ చేసిన చోళీలుట. నా శార్ధంట." మార్కెట్‌లో అదీ పురాతనమైన కన్‌సర్‌వేటివ్‌నెస్ వుంటే మద్రాసు మార్కెట్‌లో ఇప్పుడు చీరలు అమ్మకాలు బాగా బాగా తగ్గిపోయాయట... ఏం చేస్తాం?"

"మనం పోవడం, అదీ త్వరగా పోవడం,



**రాజకీయనేత మీద పడ్డాడు**

ప్రముఖచిత్రకారుడు ఎం.ఎఫ్. హుసేన్ ఇప్పుడు సినిమా తారామణులను వదిలేసి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి మాయావతి అంటే తనకు చాలా ఇష్టమని తేల్చాడు. ఆమెను పొగుడుతూ, తనకు నచ్చిన ఆమె సుగుణాల్లో ఆమె అందంగా వుండటం కూడా ఒకటన్నాడు. ఈ సంగతి తెలియగానే మాయావతి ఆనందానికి హద్దుల్లేవు. దానిక్కారణం, శబానాఅజ్మీ హుసేన్ చిత్రంలో యుపి ముఖ్యమంత్రిగా నటిస్తుండటమే!

మంచిదనిపిస్తోంది. బ్రతికుంటే ఏం చూడాలో, యింకా"

"ఏమీ అనుకోకు. బాధపడకు. ముఖ్యంగా ఆడపిల్లలమీద ఓ కన్నేసి వుంచాలి. మీ ప్రమీల జాగ్రత్త... ఇలా అన్నానని ఏమీ అనుకోకు" సీతాపతి నెమ్మదిగా చెప్పాడు. ఆంజనేయులు తలవంచుకుని వింటున్నాడు...

***

ఆనంద్ ఏలూరు వచ్చి ముందు తండ్రి సీతాపతితో ఎంతో నమ్రతగా మాట్లాడాడు. ఆరోగ్యం గురించి అడిగాడు. అలాగే తన చదువుకయిన బాకీ ఎంత తీరింది తెలుసుకుని, ఓ ఇరవైవేలు తండ్రి ముందుకు తోసి, "ఈ డబ్బు మనింటికి అవసరం అని స్నేహితుల్ని అడిగితెచ్చాను. వుంచండి" అన్నాడు. సీతాపతి చటుక్కున ఆ డబ్బులు తీసుకున్నాడు. ఆ తరువాత ఆంజనేయులు గారిని కలిశాడు.

"మామయ్యా బావున్నారా" అని పలకరించి, బెంగుళూరు తన జీవితం, స్నేహితుల జీవితం ఎలా వెడుతున్నదీ చూచాయిగా చెప్పాడు.

"మీరు చాలా ఫాస్ట్‌గా వుంటున్నారనీ- మీ కన్నా అమ్మాయిలు బహుముఖంగా ఎదిగిపోతున్నారనీ రోజూ మీ గురించే మేం మాట్లాడుకుంటాం" అన్నాడు, ఆంజనేయులు.

"అవునండీ... ఈ రోజుల్లో అబ్బాయిలు అవనీయండీ. అమ్మాయిలు అవనీయండీ. వేగంగా వుండకపోతే వెనకపడతారు" ఆనంద్ చిన్నగా నవ్వి అన్నాడు.

"అవునూ, నువ్వు..."

"నేను "

"ఎవరినయినా ప్రేమించావా. ఫాస్ట్‌నెస్‌లో ఇదీ ఒక భాగమే కాబట్టి అడుగుతున్నాను. ఏమీ అనుకోకు."

"మామూలుగా అయితే మీకు మాకన్నా ఎక్కువే తెలుసు. అయినా చనువు వున్న మూలంగా దేనికి అడుగుతున్నారని ప్రశ్న వేయవచ్చా, నేను." నెమ్మదిగా అడిగాడు.

"దేనిదారి దానిదే. ముఖ్యంగా నేను ఆడపిల్ల తండ్రిని. పైగా ప్రమీల నీతోపాటే బెంగుళూరులో వుంటోంది. ఆమెను రోజూ చూస్తూ వుండి వుంటావు. నీకు తెలియకుండానే ఆమెను కనిపెట్టుకుని వుంటావు. నిజమే ఈ రోజుల్లో అందరూ ఫాస్ట్‌గా వుంటున్నారని నాకు తెలుసు." ఆంజనేయులు చాలా గౌరవంగా అడిగాడు.

"పూర్వంలా వాళ్ల ప్రవర్తనబట్టీ, వారి నడతను బట్టీ ఎవరినీ లోతుగా పరీక్షించకూడదు. మాట్లాడకూడదు. 'నా విషయం నీకెందుకు' అని అమ్మాయిల చేత అసలు అనిపించుకోకూడదు. ఇది ఇప్పటి న్యాయం.. అవునాండీ..." అని ఆనంద్ నవ్వేశాడు. నవ్వును ఆపాడు కూడా.

"బావుంది" అన్నాడు ఆంజనేయులు. కానీ ఆనంద్ తను అడిగిన దానికే కాకుండా వేరే మాట్లాడాడని అర్థమయింది. ఆనంద్ ఓసారి ఆంజనేయులు మొహం చూసి, "అంకుల్ మీతో నా గురించి చెప్పాలని వచ్చాను, నేను." అన్నాడు, హఠాత్తుగా అతి నెమ్మదిగా.

"అలానా ఏమిటి?"

"నేను ఓ అమ్మాయిని ప్రేమించాను, అంకుల్. ఆమెను పెళ్లిచేసుకోవాలను కుంటున్నాను. మీరు నాకు- మా నాన్నకన్నా ఎక్కువ. ఆయన్ని మీరు ఒప్పించగలరు. మీరు నా మాట కాదనరనే నమ్మకం-" ఆనంద్ ఆగిపోయాడు.

"నమ్మకం- ఇది ఎవరికి ఎవరి మీదైనా వుండొచ్చు. ఉండకపోవచ్చు."

"అలా అనొద్దు అంకుల్"

"నీకు నచ్చిన అమ్మాయి నీకు వున్నట్టే- మీ

నాన్నగారికి నచ్చిన అమ్మాయి వుంటే?"

"అలాంటప్పుడు ధర్మం, న్యాయం ఎవరివో ఆలోచించడం కూడా మీకు అగ్నిపరీక్ష అయినా, సులభమే అని నా ఉద్దేశం."

"అలానా" అని అంజనేయులుగారు నవ్వేసి, "ధర్మం, న్యాయం అయితే నేను నా కూతురు ప్రమీలను నిన్ను పెళ్లాడమని అడగాలి. ఎందుకంటే ఇది నా విద్యుక్ ధర్మం అవుతుందేమో?" అంజనేయులు నెమ్మదిగా అన్నాడు.

"ఒకవేళ నేను ప్రమీలను ప్రేమించినా, పెళ్లాడినా, మీ స్నేహం నాన్నగారితో ఇలా కొనసాగదు. నన్ను నమ్మండి. బంధుత్వాలకన్నా స్నేహాలు గొప్పవి. అవి పాడుచేయడం.." ఆనంద్ ఆగిపోయాడు.

"ఇంతకీ నువ్వు ప్రేమించిన అమ్మాయి ఎవరు? ఆమె కుటుంబం గురించి మీనాన్నకు ఏం చెప్పాలి?"

"మీరు చెబితే ఆయన ఏదీ అడగరు. మీ మీద అంత నమ్మకం. మీ కూతుర్ని కాకుండా మరొకరి కూతుర్ని నాకు కుదర్చమన్నప్పుడే ఆయనకు మీరంటే గౌరవభావం కల్గుతుంది. నన్నూ యక్షప్రశ్నలు వెయ్యరు."

"ఆయన ఒకవేళ నా కొడుక్కి ప్రమీలను యివ్వవని ఎందుకు అడగవురా" అంటే... నేనేం చెప్పాలి. ఆనంద్- ఆంజనేయులుగారి వైపు అదోలా చూశాడు. క్షణం ఆగి నెమ్మదిగా అన్నాడు.

"మీ ప్రమీలంటే నాకు యిష్టమే. బాగా తెలుసు. కానీ మీ ప్రమీల మరొకర్ని ప్రేమించింది. ఆమె ఇహనో, ఇప్పుడో, ఎప్పుడో ఆ మాట మీతో చెప్తుంది."

"నేను నిన్ను నమ్మేదెలా?" అన్నాడు, లోపలి భయాన్ని నొక్కిపెడుతూనే.

"ఈ మాట నా చెల్లెలి గురించి అయినా ముందు, మీ ముందు చెప్పేవాణ్ణి. నాన్నగారి స్నేహితుడిగానే కాదు అంకుల్‌గా మీరంటే నాకు చాలా ఆపేక్ష. మీ కూతురి గురించి అబద్ధాలు చెప్పడం నేను చెయ్యను. చెయ్యలేను."

ఆంజనేయులుగారు బొమ్మ అయి- ఆనంద్ మాటలు వింటున్నాడు!

"మీరు మాట్లాడండి అంకుల్- మా నాన్నతో ప్లీజ్." అంజనేయులు అలాగే ఆనంద్‌ను చూస్తూ వుండిపోయాడు- చాలాసేపు!

***

ఆంజనేయులు సీతాపతితో చెప్పలేదు. ఆనంద్‌తో చెప్పలేదు. ఏకాఏకిని బెంగుళూరు వెళ్లాడు. తన ఇనిస్టిట్యూట్‌కు నరాసరి వచ్చిన తండ్రిని చూసి ఆశ్చర్యపోయింది ప్రమీల.

"నిన్ను చూడాలనిపించింది. నీమీద కల వచ్చింది. నువ్వు ఎవరో అబ్బాయిని ప్రేమించి ఆ అబ్బాయిని రిజిస్టర్డ్ మేరేజ్ చేసుకున్నట్టు ఆ కల చెప్పింది. అందుకే భయమేసింది. వచ్చాను."

"నేను దొంగతనంగా మీకు చెప్పకుండా ఎవరినో పెళ్లిచేసుకోవడం జరగదు. నేను ఏది చేసినా మీతో చెప్పే చేస్తాను. నన్ను నమ్మండి."

"ఇంతలా చెప్పేదానివి, ఓసారి వెనక్కివెళ్లి చూసుకో, మన ఆనంద్ లాంటి మెరికలాంటి కుర్రాణ్ణి కాదని నువ్వు వేరొకర్ని ప్రేమించావంటేనే నీ ఆలోచన మీద నాకు అనుమానం వేస్తోంది. ఏం చెప్పను." అన్నాడు, నీళ్లు నములుతూ ఆంజనేయులు.

"నేను ఆనంద్‌ని కాదనాలేదు. వేరొకర్ని ప్రేమించాలేదు. అతగాడే రోజుకో అమ్మాయితో తిరుగుతాడు. ప్రస్తుతం రాధ మోజులో పడ్డాడు." అంది ప్రమీల.

"నువ్వు ఎవర్నీ ప్రేమించలేదా, నిజం చెప్పు?"

"అసలు నేను ప్రేమించిన విషయం మీకు ఎవరు చెప్పారు, నాన్నా" ఆంజనేయులు గబగబా అంతా చెప్పాడు. జరిగింది కొంచెం చిలవలు పలవలూ చేసి చెప్పాడు. విమల అంతా విని,

"ఆనంద్ మాటలు మీరు నమ్మేరా. ఇదా సంగతి? దీనికోసం డబ్బు ఖర్చుపెట్టుకుని ఇంతదూరం వచ్చారా పిచ్చినాన్నా" అంది ఆశ్చర్యంగా.

ఆంజనేయులుకు అంతా అయోమయంగా అనిపించింది, కాసేపు. కాసేపు కోపం వచ్చింది. కాసేపు మనశ్శాంతి దొరికినట్టూ అనిపించింది.

"మీకు ఆ ఆనంద్ సంగతి సరిగ్గా తెలియదు. అతను బహుశా వాళ్ల నాన్నగారికీ, మీకూ భయపడి ఉంటాడు. అందుకే చిన్నకథ అల్లి నామీద చెప్పాడు."

"అమ్మయ్య" అనుకున్నాడు మొదట ఆంజనేయులు లోలోపల. ఆ తరువాత "సరే నిన్ను దూరంగా వుంచి చదివిస్తున్నాను. నా సగం దృష్టి నీమీదే వుంటుంది. ఈ కాలం అబ్బాయిలతో జాగ్రత్త. నువ్వు ఎవరినైనా ప్రేమించు. కానీ ఎదుటిమనిషి నిన్ను ప్రేమిస్తున్నాడో లేదో చూసుకో. అది చాలా ముఖ్యం. వ్యామోహం, ప్రేమ అవదు. తెలిసిందా?" అన్నాడు. ఆ తరువాత ఏలూరు వెళ్లడానికి లేచాడు. ప్రమీల తండ్రిని వెళ్లనిచ్చి, కాసేపు ఆలోచించి గణేశ్‌కు ఫోన్ చేసింది. "చూడు గణేశ్. చూచాయిగా మన సంగతి మానాన్నకి తెలిసింది. నేను మన గురించి చెప్పలేదు. ఓ ఆర్నెల్లు లేకపోతే ఏడాది మనం మన పెళ్లిమాట ఎత్తద్దు. ముఖ్యంగా ఆ ఆనంద్ కంటపడొద్దు. కావాలంటే నువ్వు వాడిముందు నన్ను తిట్టు, నేనూ అలాగే నిన్ను తిడతాను. సరేనా" అంది.

ప్రమీల కాసేపు అవతలి సంభాషణ విని, "ఫూల్ నేను కావాలంటే నువ్వు ఏడాది ఆగవల్సిందే? ఒకవేళ నువ్వు, ఈ లోపున మరో అమ్మాయిని చేసుకుంటానంటే నేనేం చెప్పలేను. నాకు నువ్వు కాకపోతే మరొకడు. ఏదీ ఆలోచించుకుని తిరిగి ఫోన్ చెయ్యి" అని ఫోన్ పెట్టేసింది!! మామూలుగా ఏ అశాంతికీ లోనవకుండా, అతి సహజంగా తనపనిలో ఇమిడిపోయింది. ■

### ఊర్మిళకు అవార్డు

'భూత్' చిత్రం విడుదల తరువాత బాలీవుడ్ నటి ఊర్మిళామాతోండ్కర్‌కు మహారాష్ట్ర గౌరవపురస్కారం ఇస్తున్నారని తాజా సమాచారం. హిందీ సినీపరిశ్రమకు ఆమె చేసిన సేవలకు ఈ అవార్డు ఇస్తున్నారని అనుకుంటున్నారు. 'భూత్'లో ఆమె ఒళ్లు జలదరించే నటన ప్రదర్శించిందనేది అందరి అభిప్రాయమూ. 'భూత్' చూసిన జర్నలిస్టులు సైతం భయపడ్డారనేది ముంబయి వార్త. 'కౌన్?'లో మాత్రం తక్కువ చేసిందా?

